క్లుప్తంగా

బైకు దొంగకు జైలు

కొత్తగూడ: బైకును దొంగిలించిన వ్యక్తికి మహబూబాబాద్ జడ్జి నాలుగు నెలల పది రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై నగేష్ శుక్రవారం తెలిపారు. గూడూరు మండలం నేలవంచకు చెందిన మద్దెల రమేష్ కొత్తగూడ మండలం మోకాళ్లపల్లి గ్రామంలోని చుట్టాల వద్దకు వచ్చి ఇంటి ముందు తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి పడుకోగా బీరబోయిన వంశీ అనే యువకుడు చోరీ చేశాడు. రమేష్ ఫిర్యాదు మేరకు జనవరి 21కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో నేరం రుజువు కావడంతో శిక్ష విధించినట్లు జడ్జి వివరించారు. చోరీలకు పాల్పడి జైలుపాలు కావొద్దని సూచించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

డోర్నకల్: మండలంలోని వెన్నారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డోర్నకల్ ఎస్సై శ్యాంసుందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వెన్నారం గ్రామానికి చెందిన ఆవుల రవీందర్(58) డ్రైవర్‌గా పని చేస్తూ కొంత కాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గురువారం భార్య మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరేసుకుని ఆత్యహ్యతకు పాల్పడ్డాడు. శుక్రవారం మృతుడి కుమారుడు సతీష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

వాహనం ఢీకొని గేదె మృతి

కురవి: గుర్తు తెలియని వాహనం ఢీకొని పాడి గేదె మృతి చెందిన సంఘటన సీరోలు మండలం కాంపల్లి శివారు పెద్దమ్మ గుడి వద్ద ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. కాంపల్లి శివారు పెద్దమ్మ గుడి సమీపంలో గుర్తు తెలియని వాహనం గేదెను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతదేహం రోడ్డు పక్కనే ఉండడాన్ని గమనించకపోవడంతో కాంపల్లికి చెందిన కొమ్ము ఉప్పలయ్య, బొజ్జ గణేష్‌లు ద్విచక్రవాహనంపై ఖమ్మం వైపు వెళ్తుండగా గేదెను ఢీకొట్టారు. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. మరికొద్ది సేపటి తర్వాత సక్రాం తండాకు చెందిన బానోత్‌పంతులు, అతని భార్య సంధ్యలు ద్విచక్రవాహనంపై ఖమ్మం వైపు వెళ్తుండగా గేదెను గమనించక ఢీకొట్టారు. దీంతో పంతులుకు గాయాలయ్యాయి. వెంటనే వీరిని ప్రైవేట్‌కు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

గార్ల: మండలంలోని కొలిమికొట్టం బజారుకు చెందిన శీలంశెట్టి రాంభద్రయ్యకు చెందిన పాడి గేదెను శుక్రవారం ఉదయాన్నే మేతకు వదిలాడు. గ్రామ సమీపంలో విద్యుత్ తీగ తెగి కిందపడటంతో తీగ గేదె కాళ్లకు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని యజమాని పేర్కొన్నాడు.

గడ్డివాము దగ్ధం

నర్సింహులపేట: మండలంలోని పెద్ద నాగారానికి చెందిన దొడ్డబోయిన అయిలయ్యకు చెందిన గడ్డివాము శుక్రవారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. పశువులకు మేత లేకుండా నాలుగు ఎకరాల గడ్డి పూర్తిగా కాలిపోయిందని, ప్రభుత్వం పశుగ్రాసం అందజేయాలని బాధిత రైతు డిమాండ్ చేశారు.

నల్లబెల్లం పట్టివేత

కేసముద్రం: రాజమండ్రి నుంచి మహబూబాబాద్‌కి నవతట్రాన్స్‌పోర్ట్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 5క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పటిక పట్టుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కి చెందిన కుమ్మరి నరేష్, శ్రీనివాస్‌లు, రాజమండ్రి నుంచి నవతట్రాన్స్‌ఫోర్ట్ వాహనంలో బెల్లం, పటికను మానుకోటకు తరలిస్తుండగా, సమాచారం మేరకు తనిఖీ చేసి పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి, వాహనం సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

డోర్నకల్: బాపూజీనగర్‌కు చెందిన వ్యక్తి వడదెబ్బతో గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. బాపూజీనగర్‌కు చెందిన ఎముడల సాయికుమార్(31) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడు రోజుల క్రితం వడదెబ్బ తగలడంతో మహబూబాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ప్రజాధనం దుర్వినియోగం

కొత్తగూడ: దశాబ్ది ఉత్సవాలు కాదు ప్రజాసమస్యలను పరిష్కరించాలని రైతుకూలి సంఘం జిల్లా నాయకుడు గుజ్జు దేవేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులు నిర్వహించడంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. శ్రీశైలం, యుగెందర్, పుల్లన్న, జీవన్, రాంచంద్రు, వెంకటేష్, జామ్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మరిపెడ రూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన పలువురు సీపీఎం పార్టీ నాయకులు డీఎస్ రవిచంద్ర సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ రఘురాములు, నాయకులు పరమేష్, పుల్లయ్య, వెంకన్న, శంకర్, నాగార్జున పాల్గొన్నారు.

ఊరూరా దశాబ్ది ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పలు చోట్లు కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. **- సాక్షి నెట్‌వర్క్**

మహబూబాబాద్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మరిపెడ: అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్ అర్బన్: జెండా వందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు



మహబూబాబాద్ రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మహబూబాబాద్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ మాలోత్ కవిత





కురవి: జెండావందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో..



గూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుజాత



కురవి: గుండ్రాతిమడుగు జీపీలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్



గంగారంలో..



నెల్లికుదురు: ఎంపీడీఓ కార్యాలయంలో..



బయ్యారం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రమేష్



పెద్దవంగర: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



కేసముద్రం: జెండా వందనం చేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ నీలంసుహాసినిదుర్గేష్



తొర్రూరు రూరల్: గుర్తూరులో..



మరిపెడ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో..



కొత్తగూడ: జవాన్లను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ చందా నరేష్



గార్ల: జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



గూడూరు: సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అధ్యక్షురాలు రాధ



మహబూబాబాద్ రూరల్: సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు



చిన్నగూడూరు: ఉగ్గంపల్లి రైతువేదికలో..



నర్సింహులపేట: కొమ్ములవంచ సబ్‌స్టేషన్‌లో..



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న బి.విజయసారథి



మరిపెడ: సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిశేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'గీత బీమా' గడువు పొడిగించాలి



డీపీఈఓకు వినతిపత్రం ఇస్తున్న కేజీకేఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్: గీత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గీత బీమా పథకం నమోదు గడువు పెంపును పొడిగించాలని జిల్లా గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేజీకేఎస్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ.. గడువు మే10వ తేదీతో ముగిసిందని, ఇంకా కొందరు దరఖాస్తు చేసుకోని వారు ఉన్నారన్నారు. మరో 10రోజుల గడువు పెంచి గీత కార్మికులందరు బీమా పథకాన్ని పొందే విధంగా సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గాడిపెల్లి శ్రీనివాస్, గుదే వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



గార్ల: సన్మానిస్తున్న అజ్మీరా వెంకన్న



కురవిలో..

గార్ల: బీఎస్పీ ఆధ్వర్యంలో మండలంలోని తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులను గార్లలో శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షులు అజ్మీరా వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 42మంది ఉద్యమకారులను సన్మానించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు భూక్యా నాగేశ్వరరావు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, గట్టు అనంతరాములు, కొమ్రాజు జగదీష్, శ్రీనుగౌడ్, జి.సక్రు, జడ సత్యనారాయణ, జంపాల విశ్వ, ఇర్రి రవి, వీరస్వామి, సాగర్, సురేష్, గణేష్, సతీష్, కోల కుమార్‌గౌడ్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

కురవి: పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రంగా రూపుదిద్దుకునేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నాయకులు గుగులోత్ రవినాయక్, నల్లు సుధాకర్‌రెడ్డి, గుంటి సురేష్, అల్వాల కార్తీక్‌లను పార్టీ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నంరాజన్న, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతువేదికలో గతేడాది పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కులను ఆమె అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఏజెన్సీ మండలాల్లో రైతులకు రెవెన్యూ రికార్డులు లేక ఎలాంటి లబ్ధి జరగడం లేదన్నారు. ఏజెన్సీ గ్రామాల్లోని రైతులను ప్రత్యేకంగా గుర్తించి మండల వ్యవసాయాధికారి గుర్తింపుతో పంటలకు బీమా వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయ, సర్పంచ్ రణధీర్, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ భారతి, ఏఓ ఉదయ్ పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు: వరంగల్ డివిజన్ నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఈనెల 4,5,6వ తేదీలలో జరిగే ఎంసీపీఐ(యూ) రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌యాదవ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్లీనరీకి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, బుచ్చిరాములు, స్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటినుంచి రేషన్ డీలర్ల సమ్మె

దంతాలపల్లి: నేటినుంచి మండలంలో రేషన్ డీలర్లు సమ్మెలో పాల్గొంటారని రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు పొన్నాల ఉమేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు గౌరవవేతనం ఇవ్వాలన్నారు. 3నెలల నుంచి కమీషన్లు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ డీలర్లు చనిపోతే దహన సంస్కారాలకు బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం చేయాలన్నారు.

శిఖం భూములను కాపాడండి

గూడూరు: మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి పక్కన గల కోడి చెరువు శిఖం భూములు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపం వరకు ఉన్నాయని, వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి రక్షించాలని ఆయకట్టు రైతులు జున్నూరు వెంకన్నగౌడ్, ఎంసీపీఐ (యూ) నాయకులు పానుగంటి నర్సయ్య, నూకల ఉపేందర్ యాదవ్ కోరారు. శుక్రవారం తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు సన్మానం

కురవి: మండలంలోని నేరడ గ్రామంలో ఇటీవల వెలువడిన టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పవిత్ర, దివ్య, రాహుల్, విద్య, వాసవిలను శుక్రవారం డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూనిఫాంల పంపిణీ

నెల్లికుదురు: పాఠశాలల పునఃప్రారంభానికి వారం రోజుల ముందే విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ గుగులోతు రాము తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం అందించిన యూనిఫాంలను విద్యార్థులకు అందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దంతాలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల నోడల్ ప్రధానోపాధ్యాయులు బుధరాపు శ్రీనువాస్ శుక్రవారం అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేశారు. సర్పంచ్ సుస్మిత, ఎంపీటీసీ యాకన్న, చైర్మన్ రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతు దినోత్సవం బూటకం

గార్ల: రైతు దినోత్సవం ఒక పెద్ద బూటకం అని, నేడు గార్లలో జరిగే రైతు దినోత్సవం వేడుకలను హాజరుకావడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని నేటికీ అమలు చేయకుండా, రైతు దినోత్సవం జరుపుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగదన్నారు.

బొడ్రాయి దశాబ్ది ఉత్సవాలు

గార్ల: గార్లలో బొడ్రాయి ప్రతిష్ఠించి శుక్రవారానికి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రజలు జలాభిషేకం చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ లాంఛనంగా ప్రారంభించారు.

అర్హులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

గార్ల: మండలంలో పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ రాముకు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు వీరభద్రం, సీహెచ్ గణేష్, శంకర్, మల్లేష్, కొండల్ రావు, మంగయ్య, జగన్నాథం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం

కేసముద్రం: తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకురాలు జక్కుల కొమురక్క అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రాకేష్, మధార్, రాజు పాల్గొన్నారు.

అమరువీరుల త్యాగ ఫలితమే రాష్ట్రం

గార్ల: తెలంగాణ ఉద్యమం నీళ్ల నిధులు నియామకాలు ప్రాతిపదికన జరిగిందని టీవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ అన్నారు. శుక్రవారం గార్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అవహేళన చేసిన వారు, ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నించిన వారు, తెలంగాణ వ్యతిరేక శక్తులు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంతర్భాగంగా ఉండడాన్ని తెలంగాణ ఉద్యమకారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

బయ్యారం: ప్రజల సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం సంబురాలు నిర్వహించటం సరికాదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని బాలాజీపేటలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనిప్రాంతంలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, సునీత, రాందాస్, సహదేవ్, రాంబాయి, మంగమ్మ, సీత, గణేష్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ రూరల్: మండలంలోని నీలికుర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా ఉప్పలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనపర్తి ఉప్పలయ్య, కార్యదర్శిగా కామినేని సుబ్బారావు, కోశాధికారిగా కొమ్ము కృష్ణమూర్తి, ఉపధ్యక్షులుగా ఆలేటి ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా రాడ్ బైండింగ్ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆదిముల రాము, కార్యదర్శిగా ఆదిముల నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

'పవర్ డే'ను విజయవంతం చేయాలి

డోర్నకల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5న నర్సింహులపేటలో జరిగే పవర్ డేను విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కోరారు. స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నర్సింహులపేట శ్రీవెంకటేశ్వరాలయంలో 5న నియోజకవర్గస్థాయిలో పవర్‌డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఏఈ కిరణ్ కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

గూడూరు: మండలంలోని పానుగోడులో గ్రామస్తుల ఆధ్వర్యంలో కనకదుర్గ, పోచమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠాపనలతో పాటు ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సందర్భంగా పురోహితులు బ్రహ్మశ్రీ మోత్కూరి శ్రీనివాస శాస్త్రి పర్యవేక్షణలో హోమ పూజలు జరిగాయి.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి

మరిపెడ రూరల్: మండలంలోని ఆనెపురం గ్రామ శివారులోని సర్వే నంబర్ 1/పార్ట్ ప్రభుత్వ స్థలంలో 75 చదరపు గజాల చొప్పున ఇళ్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాల పంపిణీ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలం కోసం ఇళ్లు లేని నిరుపేదలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుకు దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయం, కులం, నివాసం ధ్రువీకరణ పత్రాలతోపాటు పాస్‌ఫొటో, వితంతువులైతే భర్త మరణ ధ్రువీకరణపత్రం, దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్ జత చేసి ఈనెల 3వ తేదీ నుంచి 5 వరకు ఆనెపురం గ్రామ పంచాయతీ కార్యదర్శికి గానీ లేదా గ్రామ రెవెన్యూ సహాయకులకు గానీ అందజేయాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి ఈనెల 9న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న భాస్కర్

నెల్లికుదురు: రాష్ట్రం ఏర్పడి 10సంవత్సరాలు గడుస్తున్నా మాలలకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందారని జాతీయ మాలమహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో మాలలు ముందుండి సాధించుకుంటే, ఉత్సవాలను నిర్వహించుకుంటున్న ప్రభుత్వం మాలలు గుర్తుకు రావడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు యాకయ్య, రాంబాబు, సంజీవ, రజనికుమార్, దుర్గయ్య, రామచంద్రు, వెంకన్న పాల్గొన్నారు.